ఐదవ సందేశము

## *యేసునందలి వాస్తవికత ఉన్నది ఉన్నట్టుగానే క్రీస్తును నేర్చుకొనుట ద్వారా మన సంస్కృతికి బదులుగా ఒక్క నూతన పురుషున్ని యొక్క జీవమునందు జీవించుట*

లేఖన పాఠ్యాంశము: ఎఫె. 4:20–21; మత్తయి 11:28–30; 14:19; యోహాను 5:19, 30; 7:18; 10:30

**I. మన జీవన ప్రమాణము మన సంస్కృతి ప్రకారం ఉండకూడదు కాని యేసునందలి వాస్తవికతకు ప్రకారముగా, అనగా ప్రభువైన యేసు భూమిమీద ఉన్నప్పుడు ఆయన బయటికి జీవించిన వాస్తవికత ప్రకారముగా ఉండాలి– ఎఫె. 4: 20–21:**

A. ప్రభువైన యేసు భూమిమీద జీవించిన విధానం అన్నది నేడు మనము జీవించాల్సిన ఒక్క నూతన పురుషుని విధానమైయున్నది – మత్తయి. 11:28–30; యోహాను 6:57; 4:34; 5:17, 19, 30; 6:38; 17:

B. యేసునందలి వాస్తవికత ఉన్నది ఉన్నట్టుగానే ఉండుట (ఎఫె.4:21) అన్నది నాలుగు సువార్తలలో నమోదు చేయబడిన యేసు యొక్క జీవితపు వాస్తవ స్థితిని సూచిస్తుంది; యేసు దేవునియందు, దేవునితో మరియు దేవుని కొరకు ప్రతిదీ చేసిన జీవితాన్ని జీవించెను; దేవుడు ఆయనయొక్క జీవనములో ఉన్నాడు, మరియు ఆయన దేవునితో ఒక్కటిగా ఉండెను.

C. యేసు ఎల్లప్పుడూ దేవుని నీతికి, పరిశుద్ధతకు అనుగుణంగా ఉండే విధంగా జీవించెను; యేసుయొక్క జీవితములో వాస్తవికత యందు నీతియు మరియు పరిశుద్ధత ఎల్లప్పుడూ ప్రదర్శించబడుచు ఉండెను – 24.వ:

1. యేసు యొక్క మానవ జీవనం వాస్తవికత ప్రకారముగా ఉండెను, అంటే సంపూర్ణముగా నీతితో, పరిశుద్ధతతో కూడిన స్వయానా దేవుని ప్రకారముగానే ఉండెను.
2. దేవుడు మహిమపరచబడుట మరియు వ్యక్తపరచబడుట——అను ఈ వాస్తవికత యొక్క నీతి మరియు పరిశుద్ధతయందు నూతన పురుషుడు సృష్టించబడ్డాడు.

D. వాస్తవికతతో కూడిన జీవితాన్ని జీవించడానికి మనం క్రీస్తును నేర్చుకోవాలి మరియు ఆయనలో బోధించబడాలి; క్రీస్తును నేర్చుకోవడం అంటే క్రీస్తు యొక్క నమూనా/మాదిరిలోనికి మలుచబడటం, అనగా క్రీస్తు సారూప్యమునకు సమరూపమొందుటైయున్నది – 20–21.వ; రోమా .8: 28–29; 2 యోహా 1; యోహాను 4: 23–24.

E. సమిష్టి వ్యక్తిగా, నూతన పురుషుడు తప్పక వాస్తవికతతో కూడిన జీవనమును, అనగా యేసునందలి ఉన్నది ఉన్నట్టుగానే జీవనమును జీవించాలి——దేవుని వ్యక్తపరచు జీవనము.

F. మన మనస్సు యొక్క ఆత్మననుసరించి మనం జీవింపగోరితే, మనము సమిష్టి నూతన పురుషుని యొక్క అనుదిన జీవనమును తప్పక కలిగియుండాలి–అనగా యేసునందున్న వాస్తవికతకు అనుగుణమైన జీవనమును కలిగియుండాలి–ఎఫె. 4:23.

**II. ఒక్క నూతన పురుషుని యొక్క జీవనము అన్నది యేసు యొక్క జీవనమువలె ఖచ్చితముగా ఉండాలి; సమిష్టి దైవ–మానవునిగా ఒక్క నూతన పురుషునిగా, మనము దైవ–మానవుని యొక్క జీవనమును జీవించుట అవసరం–ఫిలి.1:19–21; 3:10; ఎఫె .4:20–21; cf. 1 యోహా. 4:17 మరియు ఫుట్‌నోట్ 5:**

A. క్రిస్తుని మానవ జీవనము అనునది మానవ సుగుణాలలో దేవుని లక్షణాలను వ్యక్తీకరించడానికి దేవునిని జీవించుటైయున్నది; ఆయన యొక్క మానవ సుగుణాలు దైవిక లక్షణాలతో నింపబడెను, మిళనమాయెను, పూర్తిగా నిండియుండెను – లూకా 1:26–35; 7: 11–17; 10: 25–37; 19: 1–10:

1 ప్రభువైన యేసు భూమిమీద ఉన్నప్పుడు, ఆయన మానవునిగా ఉన్నప్పటికీ, ఆయన దేవునినే జీవించెను – యోహాను 6:57; 5:19, 30; 6:38; 8:28; 7:16–17.

2. ప్రభువైన యేసు దేవుణ్ణి జీవించాడు మరియు ప్రతిదానిలో దేవుణ్ణి వ్యక్తపరిచాడు; ఆయన ఏమి చేసిననూ దేవుడు ఆయనలో నుండి మరియు ఆయనద్వారా పనిచేయుటగా ఉండెను – 14:10.

3. ప్రభువైన యేసు జీవించిన జీవితం పరిపూర్ణముగా దేవుని క్రొత్త నిబంధన గృహపాలన ప్రకారముగా మరియు దేవుని క్రొత్త నిబంధన గృహపాలన కొరకు ఉండెనని మార్కు సువార్త వెల్లడించింది.

B. మొదటి దైవ–మానవుని యొక్క విస్తరణగా, పునరుత్పత్తిగా మరియు కొనసాగింపుగా, మనము ఆయన జీవించిన అదే జీవన విధానముగల జీవితాన్ని జీవించాలి – 1 యోహా. 2:6:

1. ప్రభువు యొక్క దైవ–మానవ జీవనము మన దైవ–మానవ జీవనము కొరకు ఒక నమూనాను/మాదిరిని ఏర్పాటు చేసెను–దేవుడు మానవత్వమునందు వ్యక్తమయ్యేలా జీవించడానికి సిలువవేయబడుట–గల. 2:20.
2. మనల్ని మనం తృణీకరించుకోవాలి, క్రీస్తు మరణమునకు సమానానుభవము గలవారమవ్వాలి, మరియు ఆయన ఆత్మయొక్క సమృద్ధివంతమైన సరఫరా చేత ఆయనను ఘనపరచాలి–మత్తయి 16:24; ఫిలి.3:10; 1:19–21.
3. మనం స్వీయ–కృషిని తిరస్కరించాలి మరియు స్వాభావిక మానవుని నిర్మాణాన్ని ఖండించాలి; క్రైస్తవ సుగుణాలు ముఖ్యముగా దైవిక జీవమునకు, దైవిక స్వభావమునకు, మరియు స్వయానా దేవునికి సంబంధించినదై ఉందని మనం తప్పక గ్రహించాలి – గల. 5:22–23.

4. దైవ-మానవ జీవితాన్ని జీవించినవాడు ఇప్పుడు ఆత్మగా మనలోను మరియు మన ద్వారాను జీవించుచున్నాడు; మనలను నింపునట్లు మరియు ఆక్రమించునట్లు ఈయనను తప్ప మరి దేనిని కూడా అనుమతించకూడదు – 2 కొరి. 3:17; 13: 5; ఎఫె. 3:16-19.
5. లూకా 6:36 లో ఆయన మనకు ఆజ్ఞాపించిన దాన్ని స్వీకరించడానికి (ఆత్మలో మరియు ప్రార్థన వాతావరణములో) మన వ్యక్తిత్వామంతటిని ప్రభువుకు తెరచుకోవాలి: "కాబట్టి మీ తండ్రి కనికరముగలవాడై యున్నట్టు మీరును కనికరముగలవారమై ఉండుడి"; మనము ప్రతి ఉదయాన్నే కనికరముగలవానిగానున్న ప్రభువును సంప్రదించాలి – విలా. 3:22-23; రొమా. 9:15 మరియు ఫుట్‌నోట్ 2; నిర్గ. 34: 6; కీర్త. 103: 8; లూకా 1: 78-79; 10: 25-37; రొమా. 12:1.

**III. ఐదు రొట్టెలు మరియు రెండు చేపలతో ఐదువేల మందిని పోషించుటనే అద్భుతాన్ని ప్రదర్శించుటలో, ప్రభువు తన శిష్యులకు తన నుండి నేర్చుకోనునట్లు తర్ఫీదు ఇచ్చాడు – మత్తయి. 14: 4-21; 11:28-30:**

A. మత్తయి 14:19 ఆయన ఐదు రొట్టెలు మరియు రెండు చేపలను తీసుకున్నాడు, మరియు ఆయన వాటిని ఆశీర్వదించబోతున్నప్పుడు, ఆయన పరలోకము వైపుకు కనులెత్తి చూచెను:
   1. *పరలోకము వైపు కనులెత్తి చూచుట* అనగా ఆయన తన మూలము వైపుకు, అనగా పరలోకమందున్న తండ్రి వైపుకు కనులెత్తి చూచెనని సూచిస్తుంది:
      a. ఆశీర్వాదమునకు మూలము తాను కాదని ఆయన గ్రహించియున్నాడని ఇది సూచిస్తుంది; పంపబడినవాడు కాకుండ, పంపిన వానిగానున్న తండ్రియే ఆశీర్వాదానికి మూలముగా ఉండాలి – cf. రొమా. 11:36.
      b. మనం ఎంతెక్కువగా చేయగలమో లేదా మనం ఏమి చేయాలో ఎంతెక్కువగా ఎరిగియున్నామో దానితో సంబంధము లేకుండా, మనము చేసే దానిపై పంపినవానియొక్క ఆశీర్వాదము అవసరమని మనము గ్రహించాలి తద్వారా మనయందు కాకుండ, ఆయనయందు నమ్మికయుంచుట ద్వారా సరఫరా సాధనాలుగా మనము ఉండగలము– cf. మత్తయి. 14:19; సంఖ్యా. 6: 22-27.
   2. పరలోకమందున్న తండ్రి వైపు ఆయన కనులెత్తి చూచుట అనునది పరలోకమందున్న తండ్రిచేత భూమిమీదకి పంపబడిన కుమారునిగా , ఆయన తండ్రితో ఒక్కటైయున్నాడు, తండ్రియందు నమ్మికయుంచియున్నాడు–యోహాను 10:30:
      a. మనకు తెలిసియున్నది మరియు మనం చేయగలిగేది అంతయు శూన్యమే; ప్రభువుతో ఒక్కటిగా ఉండటం మరియు ఆయనయందు నమ్మికయుంచుటయే మన పరిచర్యలో సమస్తముగా ఉండునని అర్థం– cf. 1 కొరి. 2:3-4.
      b. మనము ప్రభువుతో ఒక్కటిగా ఉండటం మరియు ఆయనయందు నమ్మిక ఉంచడం ద్వారానే ఆశీర్వాదం వస్తుంది – cf. 2 కొరి 1:8-9.
   3. ప్రభువు తనకుతానుగా ఏమీ చేయలేదు – యోహాను 5:19; cf. మత్తయి.16:24:
      a. మనల్ని మనం తిరస్కరించుకోవాలి మరియు మనంతట మనమే ఏదైనా చేయాలనే ఉద్దేశమును కలిగి ఉండకూడదు కాని ప్రతిదీ ఆయన మూలముగానే చేయాలనే ఉద్దేశమును కలిగి ఉండాలి.
      b. స్వయాన్ని తిరస్కరించడానికి మరియు యేసు క్రీస్తు ఆత్మ యొక్క సమృద్ధివంతమైన సరఫరా ద్వారా మరొక జీవము ద్వారా జీవించడానికి మన ఆత్మను నిరంతరాయముగా సాధకము చేయాలి – ఫిలి. 1:19-21.
   4. ప్రభువు తన స్వంత చిత్తాన్ని వెతకలేదు, కానీ తనను పంపినవాని చిత్తమునే వెతికెను – యోహాను 5:30; 6:38; మత్తయి .26: 39,42:
      a. ఆయన తన ఆలోచనను, తన ఉద్దేశమును మరియు తన సంకల్పమును తిరస్కరించెను.
      b. ఈ విషయముపట్ల మనమందరం తప్పక అప్రమత్తముగా ఉండాలి– కొంత పనిని చేయడానికి మనము పంపబడినప్పుడు, మన స్వంత గురిని వెతకడానికి దాన్ని అవకాశముగా తీసుకోకూడదు; మనలను పంపిన ప్రభువు యొక్క ఆలోచనను, ఉద్దేశమును, లక్ష్యమును, గురిని, మరియు సంకల్పమును వెతకాలి––cf. 1 తిమో. 5:2.
   5. ప్రభువు తన సొంత మహిమను వెతకలేదు, కానీ తనను పంపిన తండ్రి యొక్క మహిమనే వెతకియున్నాడు – యోహాను 7:18; 5:41; cf. 12:43:
      a. పదవీ వ్యామోహము కలిగి ఉండడం అంటే మీ స్వంత మహిమను వెదకడమైయున్నది – cf. 3 యోహాను 9.
      b. మన పనిలో మన స్వయము, మన ఉద్దేశము మరియు పదవీ వ్యామోహము మూడు పెద్ద నాశనము చేసే "పురుగులు" అని మనం చూడాలి; మనం వాటిని ద్వేషించడానికి తప్పక నేర్చుకోవాలి.

B. మనం ఎల్లప్పుడూ ఆయన పునరుద్ధరణలో ప్రభువు కొరకు ఉపయోగకరముగా ఉండగోరినట్లయితే, మన స్వయము తప్పక తృణీకరించబడాలి, మన ఉద్దేశము తిరస్కరించబడాలి, మరియు ఒక్క నూతన పురుషుని నిమిత్తం మన పదవీ వ్యామోహమును మనము విడిచిపెట్టవలెను – మత్తయి.16:24.

© 2020 Living Stream Ministry